జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 19 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 2

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన, నిత్యకల్యాణం

- **స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు**



**భద్రాచలం, అక్టోబరు 18, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి శనివారంను పురస్కరించుకొని అంత రాలయంలో ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన సేవ నిర్వ హించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యక ల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరి గింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను నిర్వహించారు. అలాగే స్వామి వారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సమయంలో ఆయ నకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆల యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.





## చేతివృత్తుల ద్వారా..
# స్వావలంబన సాధించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
- **ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసిన గిరిజన యువతకు కలెక్టర్ అభినందనలు**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:** జిల్లా యువత చేతివృత్తులను అభ్యసించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించి, సమాజంలో స్థిర స్థానం సంపాదించగలరని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో ఎన్ ఎస్ టి ఐ– ఎఫ్ ఎఫ్ ఎస్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసిన ఎనిమిది మంది గిరిజన యువతను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేతివృత్తులు ఎప్పటికీ కాలాతీతం కాని నైపుణ్యాలని ,ఈ యువత మూడు నెలలపాటు కష్టపడి శిక్షణను పూర్తి చేశారని, వారి నైపుణ్యాలతో భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి అవకాశాలను పొందడమే కాకుండా ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తారని అన్నారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొన్న అభ్యర్థులు ఫర్నిచర్ తయారీ, ఫిట్టింగ్స్, డిజైన్, ప్రాక్టికల్ వర్క్ షాప్ లలో ప్రావీణ్యం సాధించారని, శిక్షణ పూర్తయిన తర్వాత వారికి నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు పొందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం తరఫున ప్రతి అభ్యర్థికి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.5,000 చొప్పున అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర యువత కూడా ఈ తరహా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ ఎఫ్ ఎఫ్ ఎస్ సి రీజనల్ వైస్ ప్రెసిడెంట్ పి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి ఐ హైదరాబాద్ సంస్థ నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ టి ఐ ప్రతినిధులు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారులు, శిక్షణ పొందిన యువత పాల్గొన్నారు.



## యథేచ్ఛగా..
# మొరం దందా !

- **వ్యాపారులదే ఇష్టారాజ్యం**

**టేకులపల్లి, అక్టోబర్18, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని ప్రభుత్వ భూముల నుంచి అనుమతి లేకుండా మొరాన్ని యథేచ్ఛగా తరలిస్తున్నారు.వ్యాపారులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ అక్రమ దందా సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా తవ్వి తీసిన మొరాన్ని ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ తతంగమంతా పగలు, రాత్రి అని తేడా లేకుండా జరుగుతున్నదని స్థానికులు చెబుతున్నారు.అధికారులు అందుబాటులో లేని శని, ఆదివారాలతో పాటు,ప్రభుత్వ సెలవు దినాల్లో మరింత జోరుగా సాగుతున్నదని విమర్శలు వస్తున్నాయి.ట్రాక్టర్ మొరాన్ని మట్టిని అధిక రేట్లకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తీయాలంటే ప్రభుత్వానికి రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఫారెస్ట్ భూముల్లో ఉన్నటువంటి గుట్టలను కరగదీస్తూ లక్షల్లో సంపాదిస్తున్న మట్టి దందాదారులు సంపాదిస్తూ మూడు పూలు ఆరు కాయలుగా నడుస్తుందని గ్రామస్తులు ఆరోపించారు.

## రాత్రివేళల్లో....
# దొంగచాటుగా...

- **భద్రాచలంలో అక్రమంగా మట్టి, ఇసుక తోలకాలకు స్టాక్ పాయింట్**
- **లారీ లోడు ఇసుక రూ.25 వేలకు అమ్మకం**
- **సీతారామ ప్రాజెక్టు నుంచి ప్రభుత్వ మట్టిని భద్రాచలం తరలింపు?**



**భద్రాచలం, అక్టోబరు 18,ప్రజాజ్యోతి :** ఇసుక, మట్టి అక్రమ తరలింపులను ఎన్ని విధాలుగా కట్టడి చేసినా అవి ఆగడం లేదు. భద్రాచలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమ మట్టి, ఇసుక తోలకాలకు ప్రత్యేక స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేసుకొని మరీ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ఒక వైపు భద్రాచలం మీదుగా ప్రభుత్వ ఇసుక రవాణా జోరుగా సాగుతుండగానే అక్రమ ఇసుక, మట్టి తోలకాలు కొనసాగిస్తున్నారు కొందరు ఆరితేరిన వారు. వీరికి పరోక్షంగా కొందరు అధికారుల అండదండలు సైతం ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. బూర్గంపాడు మండలంలో కొందరు లారీ నిర్వాహకులు భద్రాచలంలో అక్రమ ఇసుక వ్యాపారం చేసే వారితో చేతులు కలిపి ఈ దందాకు తెరలేపారు. భద్రాచలంలోని ఇండస్ట్రియల్ ఏరియా శివారున ఉన్న ఖాళీ స్థలంలో అక్రమ, మట్టి ఇసుక తోలకాలకు స్టాక్పాయింట్ ఏర్పాటు చేసి రాకపోకలు సాగిస్తున్నారు. బూర్గంపాడు మండలంలోని సీతారామ ప్రాజెక్టుకు తోడిన మట్టిని అక్కడి రెవిన్యూ అధికారుల అనుమతి లేకుండానే యథేచ్ఛగా లారీల్లో భద్రాచలం తరలిస్తున్నారు. అలాగే బూర్గంపాడు మండలంలోని అక్రమ ఇసుక పాయింట్ల నుంచి ఇసుకను సైతం స్టాక్ పాయింట్కు తరలించి సిద్దంగా ఉంచుతున్నారు. రాత్రి సమయాల్లో స్టాక్ పాయింట్ నుంచి ట్రాక్టర్కు రూ.5 వేలు చొప్పున వసూలు చేసి విక్రయిస్తున్నారు. లారీ ఇసుకకు రూ.25 వేలు సైతం వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇంత బహిరంగంగా ఇసుక, మట్టి తోలకాలు జరుగుతున్నా భద్రాచలం రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇకనైనా రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ స్టాక్ పాయింట్పై దాడి చేయడంతో పాటు అక్రమ ఇసుక, మట్టి తోలకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# భద్రాద్రిలో బీసీ సంఘాల బంద్ విజయవంతం

- నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు, మూతపడిన దుకాణాలు, పాఠశాలలు
- బంద్ లో పాల్గొన్న అఖిలపక్షం, బీఆర్ఎస్ నాయకులు






**భద్రాచలం, అక్టోబరు 18,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో బీసీ సంఘాలు, అఖిల పక్షం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆర్టీసీ బస్సులను నిలిపివేయడంతో డిపోలకు పరిమితమయ్యాయి. అలాగే వ్యాపార సంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. ఆర్టీసీ బస్టాండు వద్ద బీఆర్ఎస్, సీపీఎం, టీడీపీ, బీజేపీ, సీపీఐఎంఎల్ తో పాటు బీసీ సాధన ఐక్యవేదిక, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుల మానె రామకృష్ణ, ఆకోజు సునీల్ కుమార్ , రేపాక పూర్ణచంద్రరావు, సీపీఎం నుంచి ఏజే రమేష్, గడ్డం స్వామి, బీసీ సంఘం నుంచి బొలిశెట్టి రంగారావు, సీపీఐఎంఎల్ నుంచి కెచ్చెల రంగారెడ్డి, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, కెచ్చెల కల్పన పాల్గొన్నారు.

## చర్లలో బంద్ విజయవంతం



**చర్ల, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ):** (చర్ల మండలంలో శనివారం బీసీలకు మద్దతుగా బిఆర్ఎస్ సిపిఎం న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు తెలంగాణ బంద్ సందర్భంగా చర్ల మండలంలోని రహదారులు అన్ని నిర్మానుష్యంగా మారాయి స్వచ్ఛందంగా వ్యాపారస్తులు, బ్యాంకులు ,పాఠశాలలు, పెట్రోల్ బంకులు మూసి వేసి బంద్ ను పాటించారు .ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మోసం చేసింది అని కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో 42 శాతం రిజర్వేషన్ నిలబడదని తెలసికూడ హడావిడిగా జిఓ తీసుకొచ్చింది అని అన్నారు . కాంగ్రెసు ప్రభుత్వం బిసిలకు చేసిన మోసం పై శనివారం చర్ల బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల ప్రకారం బిసి సంఘుల రాష్ట్ర బంద్ పిలుపు మేరకు 42 శాతం అమలు చేయాలని మద్దతుగా చర్ల బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో బిసి సంఘాల నాయకులు యాదవలు రజికులు నాయిబ్రహ్మన నాయకులు వామపక్షాలు సిపిఎం నాయకులు మచ్చ రామారావు సీపీఐ ఏం ఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్నాయకులతో కలసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వామపక్షాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ని విజయవంతం చేసారు.

## చర్లలో బంద్ ప్రశాంతం



**చర్ల, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో శనివారం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు తెలుపుతూ మండలంలోని వాణిజ్య సంఘాలు, వ్యాపార వేత్తలు, పాఠశాలలు, స్వచ్ఛందంగా తెలంగాణ రాష్ట్ర బంద్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి , రైతు డివిజన్ అధ్యక్షులు ఇందల బుచ్చిబాబు , బీసీ సెల్ నాయకులు ,పటేల్ వెంకటేశ్వర్లు , ఆవుల పుల్లారావు ,తాటి రామకృష్ణ, తాండవ రాయుడు, వీసా నాగభూషణం ,ఇర్ప అంజి బాబు, జయరాం, యాదగిరి విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయమూర్తికి వినతి



**భద్రాచలం, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశ్వారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం భద్రాచలం లేదా కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తే కేసుల పరిష్కారంకు అవకాశం ఎక్కువగా ఉంటుందని, గిరిజన ప్రాంతం కావడంతో ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, పసుపులేటి రాంబాబు, బి. రామకృష్ణ, వి. సురేష్ పాల్గొన్నారు.

## కృష్ణ సాగర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**బూర్గంపహాడ్, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కృష్ణ సాగర్ నుండి తొమ్మిది మంది విద్యార్థులు అంతర్ జిల్లా క్రీడలలో అత్యద్భుతమైన ప్రతిభ కనబరిచి ఎస్జిఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని కృష్ణ సాగర్ కళాశాల ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్ ఒక ప్రకటనలో తెలిపారు.తమ కళాశాల విద్యార్థులు వాలీబాల్, హాకీ, హ్యాండ్ బాల్, టేబుల్ టెన్నిస్ లలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అవ్వడం కళాశాలకు, తెలంగాణ గురుకులాల విద్యా సంస్థకు భవిష్యత్తులో మంచి పేరు తప్పకుండా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అవ్వడం వెనుక జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్సిఓ ల చొరవతో కళాశాలకు నాణ్యమైన క్రీడా వస్తువులు, ఆట సామాగ్రి సమకూర్చడం వల్లనే కళాశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు,కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది సహకారంతోనే కష్టపడి అత్యున్నత ప్రతిభ కనబరచడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇదేవిధంగా క్రీడలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థుల వివరములు అండర్ 19 వాలీబాల్ లో రెండవ బైపిసి నుండి బి.శ్యామ్ ప్రసాద్, అండర్ 19 హ్యాండ్ బాల్ లో రెండవ హెచ్ ఇసి నుండి ఎం.జనార్ధన్, రెండవ ఎంపీసీ నుండి సిహెచ్.నవదీప్. అండర్ 19 హాకీ క్రీడలో రెండవ బైపిసి నుండి కె.కృష్ణప్రసాద్, పి . పార్థివె,రెండవ ఎంపీసీ నుండి బి.తులసి రామ్, ఎల్.భరత్, రెండవ హెచ్ ఈ సి నుండి ఎం.రామ్ చరణ్, అంతేకాకుండా టేబుల్ టెన్నిస్ లో రెండవ బైపిసి నుండి కె. శేషంత్ అని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ కోసం అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా బంద్ విజయవంతం





**అన్నపురెడ్డిపల్లి,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:** బీసీ రిజర్వేషన్ సాధన కోసం పిలుపునిచ్చిన బంద్ అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా శనివారం విజయవంతంగా కొనసాగింది. అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, గ్రామ ప్రజలు బంద్ కు విశేష మద్దతు తెలిపారు. ఉదయం నుంచే దుకాణాలు, విద్యాసంస్థలు, వ్యాపార కేంద్రాలు మూతపడ్డాయి. మండల కేంద్రంతో పాటు గ్రామ స్థాయిలో కూడా బీసీ సంఘాల నాయకులు ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించారు. బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలని, న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ నాయకులు మాట్లాడుతూ "మా వర్గాల హక్కుల సాధన కోసం ఇది ప్రారంభం మాత్రమే. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి" అని పేర్కొన్నారు. బంద్ ను విజయవంతం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ ఎస్, టిడిపి, జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. అన్ని పార్టీలు సామూహికంగా శాంతియుతంగా బంద్ ను కొనసాగించడమే కాకుండా బీసీ హక్కుల కోసం ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. మండలంలోని ప్రధాన కేంద్రాలైన అన్నపురెడ్డిపల్లి, రాజాపురం, ఎర్రగుంట ప్రాంతాల్లో కూడా బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. బంద్ ముగిసిన తర్వాత గ్రామ ప్రజలు, నాయకులు పరస్పరం ధన్యవాదాలు తెలుపుకుంటూ భవిష్యత్తులో బీసీ హక్కుల కోసం మరింత బలమైన పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. మొత్తం మీద అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా బంద్ పూర్తి విజయవంతంగా ముగిసింది.

## బంద్ విజయవంతం

- ఎక్కడికక్కడ నిలిచిన బస్సులు... మూతబడిన దుకాణాలు



**అశ్వారావుపేట, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు బంద్ ప్రకటించారు. బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని రాజకీయ పక్షాలు ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపాయి. రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తి చేస్తు బంద్ ఫర్ జస్టిస్ పేరుతోబీసీ సంఘాలు బంద్ పాటించాయి. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో శనివారం ఉదయం 6 గంటల నుంచే బంద్ ప్రభావం కనిపించింది. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన బీసీ సంఘాల జేఏసీ నేతలు కదంతొక్కారు. ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఎక్కడికక్కడ బస్సులను బీసీ సంఘాల నేతల పిలుపుతో నిలిచిపోయాయి . మెడికల్ షాపులు, అంబులెన్సులు వంటి అత్యవసర సేవలు మినహా ఏ సేవలు కూడాలేకుండా పోయాయి అందుబాటులో లేకుండా పోయాయి. అటు ఈ బంద్ కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా ప్రతిపక్షాలు సైతం మద్దతు తెలిపాయి. బీసీ సంఘాల ఐక్యతను గుర్తించి బంద్ కు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు, చాంబర్ ఆఫ్ కామర్స్ కు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకుల ప్రతినిధులకు బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ కురిసెట్టి నాగబాబు నాయుడు, బీసీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.